Series JSR

SET-4

Code No. **11**

Roll No. | | | | | | | |

Candidates must write the Code on the title page of the answer-book.

- Please check that this question paper contains **11** printed pages.
- Code number given on the right hand side of the question paper should be written on the title page of the answer-book by the candidate.
- Please check that this question paper contains **15** questions.
- **Please write down the Serial Number of the question before attempting it.**
- 15 minute time has been allotted to read this question paper. The question paper will be distributed at 10.15 a.m. From 10.15 a.m. to 10.30 a.m., the students will read the question paper only and will not write any answer on the answer-book during this period.

# SUMMATIVE ASSESSMENT - II

# తెలుగు

# TELUGU

*సమయం : 3 గంటలు* — *మొత్తం మార్కులు : 90*

*Time allowed : 3 hours* — *Maximum Marks : 90*

*The Question Paper is divided into* ***four*** *sections.*

| | |
|---|---|
| *Section A : Reading Comprehension* | *12 marks* |
| *Section B : Writing* | *18 marks* |
| *Section C : Grammar* | *20 marks* |
| *Section D : Literature* | *40 marks* |

## విభాగం – ఎ

1. కింది గద్యాంశం చదివి దిగువ ఇవ్వబడిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి. **6x2=12**

విజ్ఞానశాస్త్ర రంగంలో ఎప్పుడూ ఊహించని పరిశోధనలు జరగడం సహజమే. మానవుల మేధాశక్తి అనంతమనీ, నిత్య అన్వేషణ మానవుని తపన అనీ సైన్స్ నిరూపిస్తుంది. 'సూపర్ కంప్యూటర్' మానవుడి సృష్టి. ఆశ్చర్యపరిచే విశ్వామిత్ర సృష్టి అది. అయితే అంతకంటె దివ్య సృష్టి 'నానో టెక్నాలజీ'. బిలియన్ రెట్లు శక్తివంతమైన పదార్థాన్ని సరళ మైక్రోస్కోప్ ద్వారా చూడటం అనే అద్భుతం ఈ నానో టెక్నాలజీ ద్వారా సాధ్యమైంది.

నానో మీటర్ అంటే ఒక మీటర్‌లో ఒక బిలియన్ వంతు. అంటే మూడు లేదా నాలుగు అణువులంత. అతి సూక్ష్మమైన నిర్మాణాత్మక పదార్థమైన అణువులను ఉపయోగించుకుని అవసరానికి అనుగుణమైన పరికరాలను సృష్టించే ప్రక్రియ నానో టెక్నాలజీ.

నానో టెక్నాలజీ అనే పదాన్ని మొట్టమొదటగా టోకియో విశ్వవిద్యాలయానికి చెందిన నోరియోటానీ గుచ్చి అనే శాస్త్రవేత్త ప్రయోగించాడు. 1950 లో మాలిక్యులర్ ఇంజనీరింగ్ అని కూడా దీనిని వ్యవహరించారు. 1959 ప్రాంతంలోనే నానో టెక్నాలజీ అనే భావన బాగా ప్రాచుర్యం పొందింది. నానో స్కేల్ ఇంజనీరింగును ఉపయోగించి అతి చిన్న యంత్రాలను తయారు చేయవచ్చని తెలిసింది. అణువులు నానో పరికరాలను తయారుచేయడానికి తగినంత శక్తిని కలిగి ఉన్నాయని గ్రహించారు. ఈ రంగంలో కృషి చేసినందుకు గ్రెడ్ బైనింగ్, హెన్రిచ్ రోచర్, హాన్స్ డైనమెట్, గాంగ్ పాల్, జార్జ్ చార్‌పాక్ మొదలైనవారు నోబెల్ బహుమతిని అందుకున్నారు. నానో బయాలజీ వల్ల పారిశ్రామిక, వ్యవసాయ, అక్వా కల్చర్, సిల్వకల్చర్ మొదలైన రంగాలలో అద్భుత ప్రగతి సాధించవచ్చు. నానో మెడిసన్ వల్ల అన్ని జీవరాశుల ఆరోగ్య రక్షణ సులభతరం అవుతుంది. నానో ఉత్పత్తులతో రసాయనిక కాలుష్యాన్ని అంతం చేయవచ్చు. అయితే నానో టెక్నాలజీ పూర్తిస్థాయిలో అందుబాటులోనికి రావడానికి కనీసం ఇరవై ఏళ్ళు పడుతుందని అంచనా.

(i) నానో టెక్నాలజీ అనే పదాన్ని మొదట ప్రయోగించినవాడు :

(అ) జార్జ్ చార్‌పాక్

(ఆ) గ్రెడ్ బైనింగ్

(ఇ) మాలిక్యులర్

(ఈ) నోరియోటానీ గుచ్చి

(ii) మాలిక్యులర్ ఇంజనీరింగ్ అంటే :

(అ) బయో ఇంజనీరింగ్

(ఆ) నానో టెక్నాలజీ

(ఇ) టోకియో టెక్నాలజీ

(ఈ) ఆక్వాటెక్నాలజీ

(iii) నానో టెక్నాలజీ రంగంలో నోబెల్ బహుమతి గ్రహీతలు :

(అ) గ్రెడ్ బైనింగ్, హెన్రిచ్ రోచర్

(ఆ) హాన్స్ డైనమెట్, గాంగ్ పాల్

(ఇ) జార్జ్ చార్‌పాక్

(ఈ) పై చెప్పిన అందరూ

(iv) నానోమీటర్ అంటే :

(అ) ఒక మీటర్‌లో ఒక బిలియన్ వంతు.

(ఆ) ఒక బిలియన్‌లో ఒక మీటర్ వంతు.

(ఇ) బ్రహ్మాండంలో అణువంత.

(ఈ) అణువులో బ్రహ్మాండమంత.

(v) నానో మెడిసన్ ప్రయోజనం :

(అ) అన్నిజీవుల ఆరోగ్య రక్షణ

(ఆ) అడవుల రక్షణ

(ఇ) చేపల అభివృద్ధి

(ఈ) పైవన్ని

(vi) సైన్స్ నిరూపించేది ఏది ?

(అ) మానవుల మేధాశక్తి అనంతం

(ఆ) సత్య అన్వేషణ మానవుని తపన

(ఇ) తన మీద తనకు నమ్మకం కలిగించడం

(ఈ) పైవేవీ కావు

## విభాగం – బి

**2.** కింది సూచించిన పేరు, చిరునామాలతో విషయాన్ని వివరిస్తూ లేఖ రాయండి. **1x8=8**

14 ఆదర్శ నగర్ నెల్లూరు నివాసియైన మురళీకృష్ణ/కృష్ణవేణి–తమ కాలనీ లోని మురుగు కాలువల సమస్య గురించి మున్సిపల్ కమీషనర్, నెల్లూరు వారికి రాస్తున్నట్లుగా లేఖ.

**3.** ఈ కింది వానిలో **ఏదైనా** ఒక విషయాన్ని గురించి రెండు వందల పదాల్లో వ్యాసం రాయండి. **1x10=10**

(i) గ్రంథాలయాలు

(ii) మాతృభాషలో విద్యాబోధన

(iii) అవినీతి – నిర్మూలనా మార్గాలు

(iv) నిరుద్యోగ సమస్య

## విభాగం – సి

4. ఈ కింది పద్యపాదాన్ని గణవిభజన చేసి దిగువ ప్రశ్నలకీయబడిన జవాబుల్లో సరియైనదాన్ని ఎన్నుకొని రాయండి. **4x1=4**

'పృథుశక్తిన్ గజమూ జలగ్రహముతో బెక్కేండ్లు పోరాడి సం'

(i) పై పాదంలోని గణాలు :

(అ) సభరనమయవ

(ఆ) మసజసతతగ

(ఇ) భరనభభరవ

(ఈ) సజభజజజర

(ii) పై పాదంలో యతిమైత్రి గల అక్షరాలు :

(అ) పృ – పో

(ఆ) పృ – హ

(ఇ) పృ – క్కే

(ఈ) పృ – బె

(iii) పై పాదం ఏ పద్యానికి చెందింది.

(అ) సీసం

(ఆ) శార్దూలం

(ఇ) కందం

(ఈ) మత్తేభం

(iv) పై పాదంలో మూడక్షరాల గణాలు ఎన్ని ఉన్నాయి ?

(అ) 5

(ఆ) 6

(ఇ) 4

(ఈ) 7

5. కింది ప్రశ్నలకు దిగువ ఇచ్చిన సమాధానాల్లో సరియైనది ఎన్నుకొని రాయండి. 4x1=4

(i) ''గొప్పవారితో ఉన్న సామాన్యులనూ గౌరవిస్తారు. పూవులతో పాటు దారాన్ని కూడా సిగనెక్కిస్తారు''. ఇందులోని అలంకారం :

(అ) ఉపమాలంకారం

(ఆ) క్రమాలంకారం

(ఇ) అతిశయోక్తి అలంకారం

(ఈ) అర్థాంతరన్యాసాలంకారం

(ii) ఉపమేయ ఉపమానముల మధ్య సంబంధం ఉన్నప్పుడు లేనట్లుగాను, లేనప్పుడు ఉన్నట్లుగాను వర్ణిస్తే అది :

(అ) ఉత్ప్రేక్ష

(ఆ) అతిశయోక్తి

(ఇ) వక్రోక్తి

(ఈ) స్వభావోక్తి

(iii) ఉపమానం అంటే :

(అ) వర్ణ్య వస్తువు

(ఆ) అవర్ణ్య వస్తువు

(ఇ) సాధారణ వస్తువు

(ఈ) అసాధారణ వస్తువు

(iv) క్రమాలంకారంలో :

(అ) క్రమంలో అలంకారం ఉంటుంది

(ఆ) ముందుచెప్పిన విషయాలకు అదే క్రమంలో అన్వయము ఉంటుంది

(ఇ) ఉపమేయ ఉపమానాలకు సామ్యం ఉంటుంది

(ఈ) కొండంతను గోరంతగా చెప్పడముంటుంది

6. కింది ప్రశ్నలకిచ్చిన జవాబుల్లో సరియైనది ఎన్నుకొని రాయండి. **4x1=4**

(i) త్రికసంధికి ఉదాహరణ :

(అ) మూడు సంఖ్యలు

(ఆ) ధీరురాలు

(ఇ) ఇక్కాలము

(ఈ) వారు దెలిపిరి

(ii) ఊరు + పల్లె = ఊరుపల్లెలు – ఇందులోని సంధి :

(అ) గసడదవాదేశ సంధి

(ఆ) ద్విరుక్త టకార సంధి

(ఇ) త్రికసంధి

(ఈ) రుగాగమ సంధి

(iii) 'కుఱు, చిఱు, కడు, నడు, నిడు శబ్దాలలోని 'ఱడ'. లకు అచ్చు పరంబైనపుడు ద్విరుక టకారంబగు' – ఈ సూత్రానికి ఉదాహరణ :

(అ) కుట్టుసురు

(ఆ) నట్టిల్లు

(ఇ) నిట్టూర్పు

(ఈ) పైవన్నీ

(iv) 'జవరాలు' ఏ సంధికి ఉదాహరణ ?

(అ) పేదాదుల సంధి

(ఆ) రుగాగమ సంధి

(ఇ) గసడదవాదేశ సంధి

(ఈ) త్రికసంధి

7. కింది జాతీయాల్లో **రెండింటికి** అర్థం రాసి సొంతవాక్య ప్రయోగం చేయండి. **2x2=4**

(i) కనువిప్పు

(ii) మిన్నందుకొను

(iii) పెదవి విరుచు

(iv) అడవి కాసిన వెన్నెల

8. కింది సామెతల్లో **నాల్గింటికి** అర్థాలు రాయండి. **4x1=4**

(i) అంత్య నిష్ఠూరం కంటె ఆది నిష్ఠూరం మేలు

(ii) మొరిగే కుక్క కరవదు

(iii) పిట్ట కొంచెం కూత ఘనం

(iv) తిన్న ఇంటివాసాలు లెక్కపెట్టినట్లు

(v) మొక్కై వంగనిది మానై వంగునా !

(vi) తింటే గారెలే తినాలి, వింటే భారతం వినాలి

(vii) ఏరు దాటి తెప్ప తగలేసినట్లు

(viii) పేదవారి కోపం పెదవికి చేటు

## విభాగం – డి

**9.** కిందివానిలో **ఒక** ప్రశ్నకు జవాబివ్వండి. **1x4=4**

(i) మహోన్నతులైన స్త్రీల విశేషాలు సేకరిస్తున్న సందర్భంలో సంపాదకులు పొందిన అనుభూతులు తెల్పండి.

(ii) వృద్ధుడు చేస్తున్న సేవా కార్యక్రమం గురించి లోకం ఏమనుకునేది ? దానికి వృద్ధుడి స్పందన ఎలా ఉంది ?

**10.** కిందివానిలో **ఒక** ప్రశ్నకు క్లుప్తంగా సమాధానం రాయండి. **1x2=2**

(i) రామగిరి ఎవరు ? ఆయన దాసు దగ్గరకు ఎందుకు వచ్చాడు ?

(ii) సంపాదకులు 'మహిళావరణం' అనే పుస్తకం ఎందుకు తీసుకు రావాలనుకున్నారు ?

**11.** కింది వానిలో **రెండింటికి** అర్థం సందర్భాల్ని రాయండి. **2x3=6**

(i) మీరెక్కడున్నా, సేనెక్కడున్నా తమ పాదాలకు ప్రణమిల్లే అవకాశాన్ని మహా అదృష్టంగా భావిస్తాను.

(ii) ఆంధ్రదేశం అన్న పదంతో ఏ రాజకీయ పార్టీ లేకపోవడమే.

(iii) బంగారం కరిగించి పోసినట్లున్న ఆ సంజ వెలుగుతో తడిసి ముద్దవుతున్నాయి అక్కడి చెట్లూ, చేమలూ.

(iv) ఎందరి డబ్బు ఎగగొట్టి అట్లా అయినాడో !

12. కింది వానిలో **ఒక** పద్యాన్ని పరిచయం చేసి అన్వయ క్రమంలో ప్రతి పదానికి అర్థం రాసి తాత్పర్యాలను పేర్కొనండి. **1x8=8**

(i) సిరిలేకైన విభూషితుండె యయి భాసిల్లున్ బుధుండౌదలన్
గురుపాదానతి కేలనీగి చెవులందు న్వినికి వక్త్రంబునన్
స్థిర సత్యోక్తిభుజంబుల న్విజయము న్చిత్తంబున న్సన్మో
హర సౌజన్యము గల్గిన స్సురభిమల్లా ! నీతి వాచస్పతీ

(ii) అనవుడు నల్లనవ్వి కమలానన యిట్లను, లెస్సగాక, యో
మునివర! నీవు శిష్య గణముంగొని చయ్యన రమ్ము విశ్వనా
థుని కృప పేర్మి నెందఱతిథుల్ చనుదెంచినఁ గామధేనువుం
బని గొనునట్లుపెట్టుదు నపారములైన యభీప్సితాన్నముల్

13. కింది వానిలో **ఒక** ప్రశ్నకు సమాధానం రాయండి. **1x4=4**

(i) మాణిక్య వీణలో కవి వేటిని శుభ దినాలుగా పేర్కొన్నాడు ?

(ii) కోపం మనిషి విచక్షణను నశింపజేస్తుంది అన్న విషయాన్ని భిక్ష పాఠం ద్వారా విశదపరచండి.

14. కింది వానిలో **రెండింటికి** అర్థం సందర్భాల్ని రాయండి. **2x3=6**

(i) పద్య సంత్రాసంతో చింతలు పారిపోతాయా ?

(ii) రేపాడి మేలుకుని యే
నే పాపాత్ముని ముఖంబు వీక్షించితినో

(iii) గులకఱాల ములుకు మీదే
గొబ్బున కాలికి గజ్జె కట్టినాడు.

(iv) హితబుద్ధి కలుగని వ్రతములేల?

15. కింది వానిలో **రెండింటికి** వ్యాస రూప సమాధానం రాయండి. **2x5=10**

(i) రామ సుగ్రీవుల మైత్రిని గురించి తెల్పండి.

(ii) హనుమంతుడు సీతను అన్వేషించిన తీరు వివరించండి.

(iii) లక్ష్మణుడు మూర్ఛిల్లిన విధం తేరుకున్న తీరు వివరించండి.

(iv) రాముడు వాలిని వధించిన విధం తెల్పండి.